క్లుప్తంగా

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

విస్సన్నపేట: పార్టీల కతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ నల్లగట్ల స్వామిదాసు అన్నారు. స్థానిక ఎస్సీ లో శనివారం గుడ్‌మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, వైస్ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి పలువురు పాల్గొన్నారు.

ఆడపిల్లకు స్వాగతం పలికిన అధికారులు

జి.కొండూరు: మండల పరిధి చెవుటూరు గ్రామానికి చెందిన కొర్లపాటి స్వప్న, కిరణ్ దంపతులకు గత గురువారం ఆడబిడ్డ జన్మించిన క్రమంలోపోషణ్ పక్వాడకార్యక్రమంలో భాగంగా తల్లి, బిడ్డకు వారి నివాసంలోకి ఐసీడీఎస్ అధికారులు శనివారం స్వాగతం పలికారు. తల్లి స్వప్నకు తన బిడ్డతో ఉన్న ఫొటో ఫ్రేమ్‌ను బహుమతిగా అందజేశారు. బాలింతగా తీసుకోవాల్సి పోషకాహారంపై సీడీపీఓ పుష్పలత అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ అన్నమ్మ,ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా స్వర్ణలత

నూజివీడు: స్థానిక మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎం.స్వర్ణలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే కాలేజీలో ఎకనామిక్స్ జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న స్వర్ణలతకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. కాలేజీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం



నూజివీడు: మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సహకారంతో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ త్రివేణీదుర్గ అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణీదుర్గ మాట్లాడుతూ పట్టణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ.16 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు శంకుస్థాపనలు చేశారన్నారు. ఈ పనులు పూర్తయితే పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపడుతుందని చెప్పారు. 30వ వార్డు కౌన్సిలర్ నడకుదురు గిరీష్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ తీసుకున్న చర్యల వల్ల పట్టణంలో కొంతమేరకు కోతుల బెడద తగ్గిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను తెలపాలని కోరగా, రూ.1.20 లక్షలను ప్రభుత్వం మంజూరు చేయగా, ఇందులో రూ.40 వేలు ఖర్చయ్యాయని, రూ.80 వేలు ఉన్నాయని కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి వివరణ ఇచ్చారు. రెండో విడత శిబిరాలకు ఆనిధులను ఖర్చుచేయాలని గిరీష్ కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద ప్రభుత్వం మంజూరు చేసిన గ్రాంటు నుంచి 21వ వార్డులోని ఇందిరా కాలనీ, అజరయ్యపేటల్లో సీసీ డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించేందుకు, మంచినీటి సరఫరాకు రూ.31.41 లక్షలతో చేపట్టనున్న పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు,డీఈ లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, మెహబూబ్‌బీ, కౌన్సిలర్లు పగడాల సత్యనారాయణ, నవుడు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

- ఎంపీ కేశినేని
- టీడీపీ జిల్లా, మండల స్థాయి నాయకులు వైఎస్సార్ సీపీలో చేరిక




వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీ కేశినేని నాని, వేదికపై ఎమ్మెల్యే వెలంపల్లి తదితరులు

విజయవాడస్పోర్ట్స్:బడుగు, బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని విజయవాడ ఎంపీ కేశినాని నాని తెలిపారు. తిరువూరు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన పలువురు టీడీపీ జిల్లా, మండల స్థాయి నాయకులు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. విజయవాడలోని కేశినేని భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని సమక్షంలో టీడీపీ నాయకులకు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ కేశినేని నాని మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ ప్రభంజనం మరో సారి రానుందని చెప్పారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి పట్ల సీఎం జగన్ చూపుతున్న ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్రం పేదరిక నిర్మూలన వైపు పయనిస్తుందని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ముగ్ధులై వైఎస్సార్ సీపీలో చేరానన్నారు. వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎంతో ఉన్నతమైన ఆశయాలతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని, ఇప్పుడు ఎన్టీఆర్ ఐడియాలజీ టీడీపీలో లేదన్నారు. మోసగాళ్లు, దగాకోరులు, భూ కబ్జాదారులతో ప్రస్తుతం టీడీపీ నిండిపోయిందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందే అభ్యర్థులను జాబితాను సీఎం జగన్ విడుదల చేసి ధైర్యంగా ఎన్నికలకు వెళ్తుంటే.. టీడీపీకి అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో జిల్లాలో వైఎస్సార్ సీపీలో చేరికలు చాలా ఉంటాయన్నారు. జిల్లాలో టీడీపీ ఖాళీ అయ్యే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. ఈ ఎన్నికల అనంతరం టీడీపీకి భవిష్యత్తు ఉండదన్నారు. తనకు పార్లమెంట్ స్థానం కేటాయించిన సీఎం జగన్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కులాలు, మతాలు, ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. సీఎం జగన్ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పనులు నచ్చి అనేక మంది పార్టీలో చేరుతున్నారని, మళ్లీ జగనే కావాలని ప్రజలు సంపూర్ణ మనసుతో కోరుకుంటున్నారు. 2019 ఎన్నికల ముందు మోడీని కుటుంబ పరంగా దారుణంగా విమర్శించి అప్పటి వరకు కలిసున్న బీజేపీతో ఎందుకు విడిపోయారని చంద్రబాబును ప్రశ్నించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు...

తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు కొత్తగుండ్ల విశ్వేశ్వరరావు(మాజీ సర్పంచ్, గంపలగూడెం), కొత్తగుండ్ల చందు (గంపలగూడెం, మండల నాయకుడు), విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వశీం అక్రమ్ (ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యదర్శి), ఫయాజ్‌హుస్సేన్ (తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు), ఇస్మాయిల్ (41వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు), షాబుద్దీన్ (తెలుగు యువత ఉపాధ్యక్షులు), విసన్నపేట మండలానికి చెందిన ఎ.లాలయ్య (మండల టీడీపీ ఫోక్స్ పర్సన్), లక్ష్మయ్య (మాజీ సర్పంచ్, మండల నాయకుడు), కొత్తగుండ్ల కృష్ణ (గంపలగూడెం మండల నాయకుడు).

హ్యాట్రిక్ సాధనే ధ్యేయంగా..



మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: నూజివీడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావును అధిష్టానం ప్రకటించింది. ఆయన 11.08.1953లో జన్మించారు. బీకామ్ విద్యార్హత కలిగిన ఆయన 1983లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. తల్లిదండ్రులు వేణుగోపాల అప్పారావు, రమణాయమ్మ, భార్య సుజాత (లేటు), రాధిక, కుమారుడు వేణుగోపాల్ అప్పారావు ఉన్నారు. ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. మేకా ప్రతాప అప్పారావు 1983లో తొలి సారిగా రాజకీయాలలోకి అరంగేట్రం చేశారు. 1985లో టీడీపీలో చేరారు. 1999లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి నూజివీడు ఎమ్మెల్యే అయ్యారు. 2009లో మరల కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓటమి చెందారు. అనంతరం 2014లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేసి 10,500 మెజారిటీతో, 2019లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేసి 16,500 ఓట్ల మెజారిటీతో గెలుపొంది ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించేందుకు సంసిద్ధులయ్యారు.

సామాన్య రైతు కుటుంబం నుంచి..



సర్నాల తిరుపతిరావు

జి.కొండూరు: మైలవరం నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఎంపికైన సర్నాల తిరుపతిరావు సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. మైలవరంలో 15-02-1985 జన్మించిన తిరుపతిరావు, పదవ తరగతి వరకు చదవుకున్నారు. తండ్రి సర్నాల చిన్న జమలయ్య సహకార బ్యాంకులో అటెండరుగా పనిచేస్తున్నారు. తల్లి సర్నాల మద్దిరావమ్మ. భార్య సర్నాల నాగలక్ష్మి కుమారుడు మణికంఠ, కుమార్తె భవాని ఉన్నారు. రాజకీయాలపై ఆసక్తితో 2013 నుంచి రాజకీయాల్లోకి వచ్చిన తిరుపతిరావు 2014 నుంచి 2019 వరకు వైఎస్సార్ సీపీ మైలవరం మండల సెక్రటరీగా పనిచేశారు. 2021లో జరిగిన జెడ్పీ ఎన్నికలలో మైలవరం జెడ్పీటీసీ సభ్యుడిగా బరిలోకి దిగిన తిరుపతిరావు తన ప్రత్యర్థులపై 16 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పార్టీ పట్ల తిరుపతిరావుకి ఉన్న అంకితభావం, అభిమానాన్ని గుర్తించిన వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు.

ప్రజాసేవే లక్ష్యంగా..



నల్లగట్ల స్వామిదాసు

తిరువూరు : తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నల్లగట్ల స్వామిదాసును అధిష్టానం ప్రకటించింది. స్వామిదాసు ప్రస్తుతం వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎం.ఏ. ఎంఫిల్, బీఈడీ చేసిన స్వామిదాసు 1994, 1999లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి కోనేరు రంగారావుపై విజయం సాధించారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి దిరిశం పద్మజ్యోతి, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొక్కిలిగడ్డ రక్షణనిధిపైన తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. జగనన్న స్ఫూర్తితో పార్టీలో చేరారు. స్వామిదాసు భార్య సుధారాణి గతంలో జెడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన కుమారుడు యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. పేద విద్యార్థులకు ఆర్థికసాయం చేయడం, నిరుద్యోగ యువకులకు గ్రంథాలయ నిర్వహణ, ఎస్సీ కాలనీల్లో వృద్ధులకు దుస్తుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

'పది' పరీక్షలకు 17 కేంద్రాలు

నియోజకవర్గంలో 4,210 మంది విద్యార్థులు

నూజివీడు: ఈనెల 18 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు నూజివీడు నియోజకవర్గంలో 17 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 4,210 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. నూజివీడు టౌన్‌లో 7, మండలంలో 2, ముసునూరులో 3, చాట్రాయిలో 2, ఆగిరిపల్లి మండలంలో 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, సీ కేటగిరి కస్టోడియన్‌ల నియామకం పూర్తయిన వారంతా విధుల్లో ఉన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో బెంచీలు, తాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. పరీక్ష కేంద్రాలను నో మొబైల్ జోన్‌లుగా ప్రకటించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎల్రక్టానిక్ పరికరాలను అనుమతించారు. పరీక్షా కేంద్రం వద్దకు 8.30 గంటలకు విద్యార్థులు చేరుకోవాలి. ఇన్విజిలేటర్లను ప్రతి మూడురోజుల కొకసారి జంబ్లింగ్ విధానం ద్వారా మారుస్తారు. నూజివీడు టౌన్‌లోని 7 పరీక్ష కేంద్రాల్లో కలిపి 1740 మంది, నూజివీడు మండలంలో 410 మంది, ఆగిరిపల్లిలో 800 మంది, ముసునూరులో 780 మంది, చాట్రాయిలో 480 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంటుంది.

కమిషనర్‌గా శంకర్‌నాయక్ బాధ్యతల స్వీకారం



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా శంకర్ నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం పట్టణ అభివృద్ధి శాఖ పరిపాలనా అధికారిగా పనిచేస్తున్న శంకర్‌నాయక్ డిప్యుటేషన్‌పై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీహెచ్ వెంకటేశ్వర్లు చీరాల మున్సిపాల్టీ మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్‌కు కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

హుండీ నగదు చోరీ

ఆగిరిపల్లి: మండలంలోని చిన్నఆగిరిపల్లి శివారు సర్నాలగూడెం ఆర్‌సీఎం చర్చి వద్ద ఉన్న మేరీమాత విగ్రహం వద్ద ఉన్న హుండీలోని నగదును శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. నిర్వాహకులు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలిని ఏఎస్సై తవేరియ నాయక్ పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రతాప్ అప్పారావు గెలుపు ఖాయం

చాట్రాయి: రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నూజివీడు నియోజక అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతాప్ అప్పారావు పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని టికెట్ ఖరారు చేయడం అభినందనీయమన్నారు. సమావేశంలో ఎంపీపీ లంకా నిర్మల, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి తెలిపారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

తునికిపాడు(గంపలగూడెం): మండలంలోని తునికిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని దాత సహకారంతో పంపిణీ చేశారు. పాఠశాలలో శనివారం దాత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు 22 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు, జామెంట్రీబాక్స్‌లు అందజేశారు. సర్పంచ్ నిడికొండ మాధవి, విద్యాకమిటీ చైర్మన్ వేల్పుల రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

సీఈఏ బృందం తనిఖీ

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్‌లోని ఏపీ జెన్‌కో శిక్షణ సంస్థలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) బృందం శనివారం తనిఖీలు నిర్వహించింది. గతంలో ఏపీ జెన్‌కో శిక్షణ సంస్థను కేటగిరి-1గా గుర్తించి గతేడాది నవంబర్ వరకు సీఈఏ సర్టిఫికెట్ మంజూరు చేసింది. ఈ సర్టిఫికెట్ పొడిగించేందుకు అవసరమైన విధి విధానాలు పరిశీలించేందుకు సంస్థ ప్రతినిధులు పవన్ కుమార్ మీనా, డెప్యూటీ డైరెక్టర్ పియూష్‌కుమార్ మీనా బృందం తనిఖీ చేపట్టారని ఏపీ జెన్‌కో ట్రెనింగ్ సెంటర్ చీఫ్ ఇంజినీర్ నాగభూషణం తెలిపారు. సీఈఏ సర్టిఫికెట్ మరోసారి సంస్థకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కనిమెర్ల తండా(మైలవరం): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథరెడ్డి తెలిపారు. కళాశాల దత్తత గ్రామం అయిన మైలవరం మండలం కనిమెర్ల తండాలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వారం రోజుల స్పెషల్ క్యాంపును శనివారం ప్రారంభించారు. కనిమెర్ల తండాలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ మెగా ర్యాలీ నిర్వహించారు. చెట్ల నుంచి మానవులకు కలిగే ఉపయోగాలను గ్రామస్తులకు తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేశ్వరరావు ప్రాంగణంలో మొక్కలు నాటారు. కళాశాల ఇన్‌చార్జి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఎస్ ఉమమహేశ్వర రెడ్డి, వివిధ విభాగాధిపతులు, వలంటీర్లు, పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

నెమలి(గంపలగూడెం): మండలంలోని నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు. జనవరి 9వ తేదీ నుంచి నేటి వరకు భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలు రూ.11.14 లక్షలు వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎస్.వెంకట సాంబశివరావు తెలిపారు. విజయవాడ రాంనగర్‌కు చెందిన రూపాబాయమ్మ ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి పి.మోహన్‌రావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, సత్యసాయి సేవా సమితి సభ్యులు, స్టేట్ బ్యాంక్ సిబ్బంది లెక్కింపు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కావూరి శశిరేఖ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 160 కేసుల పరిష్కారం

నూజివీడు: రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికే లోక్‌అదాలత్‌లను నిర్వహిస్తున్నట్టు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగశైలజ అన్నారు. పట్టణంలోని 15వ అదనపు జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 160 కేసులకు పరిష్కారం చూపారు. సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదఖాసిం, ఒకటో అదనపు జడ్జి వీ వెంకటేశ్వరరావు, స్పెషల్ మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుపల్లి సత్యప్రకాష్, సీనియర్ న్యాయవాదులు మడుపల్లి బసవారావు, కేజే డిక్సన్, కేవీకే విక్రమ్‌కుమార్, సయ్యద్ ఫరూక్, పలువురు జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

111 కేసుల పరిష్కారం

తిరువూరు: స్థానిక కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. జడ్జి మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో 111 కేసులు పరిష్కరించారు. వీటిలో 18 సివిల్ కేసులు, 77 క్రిమినల్ కేసులు, 12 చెక్‌బౌన్స్, 3 మనోవర్తి, ఒక గృహహింస కేసులు ఉన్నట్లు లోక్ అదాలత్ చైర్మన్ సంకురాత్రి జనార్దనరావు తెలిపారు. అదాలత్‌లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజన్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ప్రచారాలు నిషిద్ధం

తిరువూరు: ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున రాజకీయ పార్టీలు బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, కటౌట్లు ఇతర ప్రచారాలను తొలగించాలని తిరువూరు ఆర్డీవో మాధవి ఆదేశించారు. శనివారం మాట్లాడుతూ ఆర్టీసీ బస్‌స్టేషన్లు, ప్రభుత్వ వాహనాలు, విద్యుత్ స్తంభాలు, రహదారులపై రాజకీయపరమైన ప్రకటనలు, గోడరాతలు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలను తొలగించాల్సిందిగా సూచించారు. ప్రభుత్వోద్యోగులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరించినా, ప్రచారంలో పాల్గొన్నా, బహుమతుల ద్వారా లబ్ధి పొందినా వారిపై సీసీఏ నిబంధనల ప్రకారం ఐపీసీ సెక్షన్ 171, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123, 129, 134, 134-ఏ నిబంధనల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నెమలి(గంపలగూడెం): మండలంలోని నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 23వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్ బి.సుగుణ తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవస్థానం ఆవరణలో శనివారం సమీక్ష సమావేశం జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కావూరి శశిరేఖ, సహాయ కమిషనర్ వెంకట సాంబశివరావు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు, ఎస్సై శ్రీనివాస్, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్, సర్పంచ్ రామకృష్ణ, అర్చకులు తిరునగరి గోపాలచార్యులు, అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని విగ్రహం ధ్వంసం

చాట్రాయి: మండలంలోని కృష్ణారావుపాలెం, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వెంకటాపురం గ్రామాల ఆర్‌అండ్‌బీ రోడ్డు మధ్య ఉన్న మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాన్ని శుక్రవారం రాత్రి లారీ ఢీ కొట్టడంతో ధ్వంసమైంది. సుమారు 60 ఏళ్ల క్రితం ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు.

ఓటు హక్కుని వినియోగించుకోవాలి

చాట్రాయి: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మంగా కుమారి సూచించారు. శనివారం చాట్రాయిలో ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడారు. ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎపీఓ లక్ష్మి పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

తిరువూరు: ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో తిరువూరులో ఎన్నికల సిబ్బంది రాజకీయ పార్టీల ప్రచార కటౌట్లు, ఫ్లెక్సీలను శనివారం తొలగించారు. నగర పంచాయతీ కమిషనర్‌లోవరాజుఆధ్వర్యంలో టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ సిబ్బంది పలు పార్టీలు ఏర్పాటు చేసిన ప్రచార సామగ్రిని తొలగించారు.బహిరంగ ప్రదేశాల్లో ప్రచారాలూ నిర్వహించరాదన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ముసునూరు: విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించడం అభినందనీయమని హెచ్‌ఎం రామకృష్ణారావు పేర్కొన్నారు. రమణక్కపేట జెడ్పీ హైస్కూల్లో నూజివీడు మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్ చిట్లూరి శ్రీనివాసరావు తన సొంత నిధులు రూ.15,000తో బాస్కెట్‌బాల్ క్రీడాకారులు 25 మందికి శనివారం క్రీడా దుస్తులు అందజేశారు.

సామాన్యుడికి అవకాశం కల్పించిన సీఎం జగన్



మాట్లాడుతున్న తిరుపతిరావు

మైలవరం: ఒక సామాన్యుడిని అసెంబ్లీలో కూర్చునే అవకాశం కల్పించిన ప్రజానాయకుడు ముఖ్యమంత్రి జగన్ అని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాలతిరుపతిరావు తెలిపారు. మైలవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలోశనివారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జగనన్న తనకు ఎమ్మెల్యే సీటు కేటాయించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ప్రజలను, నాయకులను కలుపుకుని తాను గెలిచి మైలవరంను బహుమతిగా ఇస్తానన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా జగనన్నను చూడాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు గంగాధరరావు, సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, పార్టీ మండల అధ్యక్షుడు గన్నెపూడి తిరుపతిరావు, మేడపాటి నాగిరెడ్డి ప్రసంగిస్తూ ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్‌ను గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌ను బహుమతిగా ఇస్తామన్నారు.

KUMAR CBSE SCHOOL

Affiliated to CBSE - 130617

KOTHURU(V), Nuzvid - Vijayawada road, NUZVID, Eluru District.

Walk-in-interview

We invite experienced Teachers to Walk in interview for the following positions:

Level	Subject	Qualification
PRIMARY	English, Hindi, & Computer	TTC / D.Ed / BEd with any Graduation
MIDDLE	English, Maths & Science	B.Ed with any Graduation
SECONDARY	English,Telugu, Social, Hindi & Biology	M.Ed / B.Ed with Graduation or Post Graduation
PET	D.P.Ed / B.Ed WITH Experience	

✦ Need Pre Primary Teachers also (Salary as per the Norms of CBSE)

Candidates may walk-in interview from 17th March to 5h May on ANY SUNDAY between 9 a.m to 1 p.m along with original certificates

Please forward your CV/Resume to pvkrmkumarcbse@gmail.com or Watsapp to 8897831235 / 8522031368.



సవరణ

తేది:16-03-2024 ... రాయపూడి శ్రీనివాసరావు

ఇండియన్ బ్యాంక్ (భారత ప్రభుత్వ సంస్థ)

నూజివీడు శాఖ, ఫోన్: 08656-232715

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు వస్తువుల హామీపై తీసుకొనిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినప్పటికీ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం ది. 27-03-2024 బుధవారం మధ్యాహ్నం 3.00 గం.లకు బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును.

క్రమ సంఖ్య	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు, చిరునామా	బంగారం బరువు (గ్రాముల్లో)
1	6962506940	మంకెన నాగ వెంకట శివకుమార్ S/o. వెంకట సత్యనారాయణ మూర్తి, డో.నెం. 25-81, R.R పేట, నూజివీడు	30.1
2	6962582840	మంకెన నాగ వెంకట శివకుమార్ S/o. వెంకట సత్యనారాయణ మూర్తి, డో.నెం. 25-81, R.R పేట, నూజివీడు	18.8
3	7028210815	మంకెన నాగ వెంకట శివకుమార్ S/o. వెంకట సత్యనారాయణ మూర్తి, డో.నెం. 25-81, R.R పేట, నూజివీడు	34.2
4	7040769046	మంకెన నాగ వెంకట శివకుమార్ S/o. వెంకట సత్యనారాయణ మూర్తి, డో.నెం. 25-81, R.R పేట, నూజివీడు	26.3
5	7057209812	మంకెన నాగ వెంకట శివకుమార్ S/o. వెంకట సత్యనారాయణ మూర్తి, డో.నెం. 25-81, R.R పేట, నూజివీడు	23.4

షరతులు-నిబంధనలు: 1. వేలమునందు పాల్గొనదలచినవారు రూ.5,000/- ధరావతు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనవలెను. పైన చూపించిన బాకీ మొత్తంతోపాటు ఇతర ఖర్చులు + వడ్డీ చేర్చబడతాయి. 2. ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంకు పంపిన నోటీసులు ఏ కారణముచేతనైనా అందక ఎడల నోటీసులు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3. ఏ విధమైన కారణం చూపకుండా వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4. అధిక మొత్తంలో పాడిన పాటదారుడు వెంటనే సొమ్ము చెల్లించి వస్తువులను పొందవలెను. 5. ఆభరణముల నాణ్యత మరియు బరువు, తదితర విషయములలో వేలం తదుపరి వచ్చు ఏ విధమైన ఫిర్యాదు/ క్లెయిమ్లకు బ్యాంకు వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.

తేది: 16-3-2024 — సం/- బ్రాంచి మేనేజర్, ఇండియన్ బ్యాంక్, నూజివీడు

వైఎస్సార్ సీపీ శ్రేణుల సందడి



నూజివీడు: వైఎస్సార్ సీపీ నూజివీడు అభ్యర్థిగా మేకా వెంకట ప్రతాప్ అప్పారావును పార్టీ అధిష్టానం ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, తదితరుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చారు. జై జగన్, జై ప్రతాప్‌అంటూ నినాదాలు చేసి, నూజివీడు ఎమ్మెల్యేగా మేకా ప్రతాప్ అప్పారావు హ్యాట్రిక్ కొడతారన్నారు.

మైలవరం: వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ అభ్యర్థిగా సర్నాల తిరుపతిరావును పార్టీ అధిష్టానం ప్రకటించడంతో మైలవరంలో పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఇప్పటి వరకు మైలవరం నియోజకవర్గం ఇన్‌చార్జిగా తిరుపతిరావు కొనసాగారు. ఇడుపలపాయ నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాలో సర్నాల తిరుపతిరావు పేరు ఖరారు కావడంతో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

అమరజీవి శ్రీరాములు ఆదర్శనీయుడు



పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రతికంటి రామచంద్రరావు

గంపలగూడెం: గంపలగూడెం గాంధీసెంటర్‌లో అమరజీవి జయంతి సందర్భంగా మండల ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో స్థానిక వర్తకసంఘం సౌజన్యంతో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రతికింటి రామచంద్రరావు ఆవిష్కరించారు.ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు వేములపల్లి రామకృష్ణ, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్లా చిన్న సత్యంబాబు, వర్తక సంఘం అధ్యక్షుడు చారుగుండ్ల సుబ్బారావు తదితరులుపాల్గొన్నారు.ర్యాలీ నిర్వహించారు. గోసవీడు, ఊటుకూరుల్లో అమరజీవి జయంతి ఘనంగానిర్వహించారు. ఊటుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 90 మంది పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను మైలవరపు సర్వేశ్వరరావు, సుభాషిణి దంపతుల సౌజన్యంలో పంపిణీ చేశారు. ఆర్యవైశ్య, వాసవీక్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

నూజివీడు:పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దోసపాటి రాము నివాళులర్పించారు. వాసవీక్లబ్ ఉపాధ్యక్షుడు చలువాది రామకృష్ణ, కార్యదర్శి గాదె శివరామకృష్ణ, కోశాధికారి చిట్లూరి కిశోర్ కుమార్, వాసవీక్లబ్ జిల్లా నేతలు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సహనం, ప్రజాప్రతినిధు లు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలవరం: పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక నూజివీడు రోడ్‌లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఆర్యవైశ్య మైలవరం మండల కార్యదర్శి కాజా మహేష్, చలువాది మధు, చారుగుళ్ల ప్రసాద్, జూలకంటి ప్రసాద్, కృష్ణమూర్తి, పిట్టల నాగేశ్వరరావు,మసనంసుధాకర్,సూరిబాబు పాల్గొన్నారు.

తిరువూరు: స్థానిక పార్టీ కార్యాలయంలో, రాజుపేట పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద అమరజీవి జయంతి కార్యక్రమాలలో తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు పాల్గొన్నారు.